విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 7, మే 2025

## సజావుగా ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలి

**విశాలాంధ్ర-అనంతపురం :** ఏపీపీఎస్సి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు సజావుగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శ్రీ బాలాజీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న ఏపిపిఎస్సి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఈనెల 03 నుండి 09 వరకు ప్రతిరోజు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉంటాయని, పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరీక్ష కేంద్రానికి 234 మంది అభ్యర్థులను కేటాయించగా, 149 మంది హాజరుకాగా, 85 మంది గైర్హాజరయ్యారు. శ్రీ బాలాజీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రానికి 360 మంది అభ్యర్థులను కేటాయించగా, 128 మంది గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు, కెఆర్ఆర్సి ఎస్డిసి తిప్పేనాయక్ పాల్గొన్నారు.

## 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఈ నెల 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నట్లు ప్రిన్సిపాల్ మోహన్కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో ఇటీవల వచ్చిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారికి సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 100 మంది, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 17 మంది పరీక్షలు వస్తారని చెప్పారు. ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి, సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందని వెల్లడించారు. అర్ధగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

## గ్రామాల్లో తక్షణమే ఉపాధి పనులు కల్పించండి

**విశాలాంధ్ర-నార్పల :** తక్షణమే గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని, సిపిఐ నాయకులు కోరారు. మంగళవారం నార్పల మండల కార్యదర్శి గంగాధర్, పెద్ద పెద్దయ్య మాట్లాడుతూ నార్పల మండలం వ్యాప్తంగా 17, పంచాయతీ గ్రామాలు ఉండగా కొన్ని గ్రామ పంచాయితీలలో మాత్రమే ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని, మిగతా గ్రామాలలో రాజకీయ ఆధిపత్య పోరులో పనులు కల్పించకపోవడం దారుణమన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద కూలీలు పనులు కేటాయించాలని నిరసనలు తెలిపినా పట్టించుకోకపోవడంలో ఎంపీడీవోపై ఏవైనా రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం ఎవరి దయాదాక్షణ్యం వల్ల వచ్చిన పథకం కాదన్నారు. 2025లో అప్పుటి వామపక్ష పార్టీల నాయకులు పోరాట ఫలితంగా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రాజకీయ ఆధిపత్యంలో భాగంగా కొన్ని గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఏర్పాటు చేయక పోవడం వల్ల కూలీలు పనులు లేక ఇంటి దగ్గర ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే ఎంపీడీవో స్పందించి రాజకీయ ఒత్తిళ్ల పక్కనపెట్టి, గ్రామాలలో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లు ఏర్పాటు చేసి, ఉపాధి కూలీకి పని కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి కూలీలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర్ నారాయణప్ప, సూరి పాల్గొన్నారు.

## పోలీసు పిల్లలకు వేసవి శిక్షణ శిబిరాలు ..

**విశాలాంధ్ర-అనంతపురం క్రైం:** ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ పిల్లలకు వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం మోరల్స్, ఎథిక్స్ అనే అంశంపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో - అందుకు ఏమి చేయాలో చిన్నారులకు వివరించారు. అప్రమత్తంగా ఉండడం, భద్రత కోసం సామాగ్రి ఉంచుకోవడం, ఇతరుల సాయం కోరడం, అనుచిత స్పర్శను గుర్తించడం, నిర్భయంగా ఉండడం, ప్రతిఘటించడం, మన అనే వారితో బాధ పంచుకోవడం అంశాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా చక్కగా వివరించారు. పిల్లలు, మహిళలు ఆపద సమయాల్లో100 కు లేదా 1098 కు కాల్ చేసి పోలీస్ సహాయం తీసుకుని రక్షణ పొందవచ్చని సూచించారు.

## వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**విశాలాంధ్ర-బెలుగుప్ప:** స్థానిక శ్రీ సత్యసాయి భజన మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. రాచెర్ల రాజశేఖర్, రాచెర్ల ప్రణవ్ సాయి, కాశంశెట్టి సుధీర్,రాచెర్ల నారాయణస్వామి కే బి.హను మంతురాయుడు సహకారాలతో చేంజ్ ఫర్ సొసైటీ టీం ఆధ్వర్యంలో కర్నూలు ఆమెలియే కంటి హాస్పిటల్, అనంతపురం మార్క్ హార్ట్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి డాక్టర్ల బృందం సాకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ సి.ఎస్.షర్మిల రిబ్బన్ కటింగ్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రాంభించారు. గుండెకు సంబంధించి 100 మందికిపైగా చికిత్సలు చేయించుకోగా 13 మంది ఆపరేషన్‌కు, కంటికి సంబంధించి 35 మంది ఆపరేషన్ చేయించాలని గుర్తించారు. ఉచిత బస్సు సహకారంతో ఆసుపత్రికి పంపుతాతమని సంస్థ సభ్యులు తెలిపారు. రచర్ల ప్రణవసాయి, కాశంశెట్టి సుధీర్, సొసైటీ టీం వ్యవస్థాపకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండులో బంగారం చోరీ

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం:** కనురెప్ప పాటులో రూ.5లక్షల విలువైన బంగారు నెక్లెస్ ఓ మహిళ చేతిలోని బ్యాగులో దుండగులు చోరీ చేశారు. కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండులో భర్త నవీన్ తో కలిసి మౌనిక అనే మహిళ పెద్దపల్లి వెళ్ళడానికి కర్ణాటక బస్సు ఎక్కింది. బస్సు ఎక్కే సమయంలో దుండగులు చాకచక్యంగా బంగారు చోరీ చేశారు. బస్సు ఎక్కిన మౌనిక సీటులో కూర్చుని బ్యాగులోని చూసుకోగా నెక్లెస్ కనపడక పోవడంతో కన్నీరు మున్నీరుగా ఏడ్చింది. పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని బాధితురాలు చెప్పారు.

## ఆశాల సమస్యలను పరిష్కరించాలి

**విశాలాంధ్ర-కూడేరు:** స్థానిక హెల్త్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యల పైన మెడికల్ ఆఫీసర్‌కి మెమొరాండం అందజేశారు. ఆశాలను కార్మికులగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కమ్యూనిటీ .హెల్త్ వర్కర్స్‌ను ఆశాలుగా మార్పు చేయాలని, ఒప్పంద జీఓలు విడుదల చేయాలని నియమకాలు ప్రభుత్వమే చేపట్టాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, 20న జరుగుతున్న దేశ వ్యాప్తంగా సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఆశా వర్కర్స్ ఎంనాగమణి, కోశాధికారి భారతి పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ఆయకట్టుకు హంద్రీనీవా సాగునీరివ్వాలి

-ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలి -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

**విశాలాంధ్ర-గుంతకల్లు :** అనంతపురం, సత్యసాయి జిల్లాలలో జిల్లాలో ఆయకట్టుకు హంద్రీనీవా నుంచి సాగునీరు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగదీష్ మాట్లాడుతూ 9వ తేదీ అనంతపురం జిల్లా రైతులకు ఉపయోగపడే కాలువను పరిశీ లించడానికి సీఎం చంద్రబాబు రానున్నారని, హంద్రీనీవా నీటిని ఆయకట్టుకు ఇస్తే రైతులు, చంద్రబాబును పాలతో అభిషేకం చేస్తారని అన్నారు. కర్నూల్‌కు 80 ఎకరాల ఆయకట్టు, అనంతపురంకు 1,8,000 ఆయకట్టు శ్రీ సత్యసాయి జిల్లాకు 2 లక్షల 32వేల ఆయకట్టు మొత్తం ఉమ్మడి అనంతపురం జిల్లాకు 3 లక్షల 40 వేలు ఎకరాల ఆయకట్టు ఉందని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆయకట్టుకు లక్షకి మించి నీరు ఇవ్వలేదన్నారు. ఇంత విస్తరణ కలిగిన జిల్లాలో సాగునీరు రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, నీరువస్తే ఆత్మ హత్యలు ఆపిన ముఖ్యమంత్రి చంద్రబాబు అవుతాడని అదేవిధంగా రాగులపాడు నుండి గుంతకల్ నియోజకవర్గానికి చెరువులకు నీళ్ల ఇస్తానని 2017లో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగాపామిడిలో ప్రకటించినా కార్యరూప దాల్చలేదన్నారు. కాలువ వెడల్పు చేసి 3850 క్యూసెక్కులు నీళ్ల పెంచి ఒక మంచి కార్యక్రమం చేపట్టారని అన్నారు. పోలీస్‌స్టేషన్లో సిబ్బంది లేక దొంగత నాలు మాన భంగాలు, హత్యలు, భూహత్యలు, ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రోటోకాల్ పేరుతో కొందరు, మరికొందరిని తిరుపతికి విజయవాడకి బందోబస్తు పేరిట పంపుతున్నారని చెప్పారు. అలాగే ప్రతిపక్షాలపైన పెట్టే దృష్టి ఫిర్యాదులపై పోలీసులు ఉంచాలని అన్నారు. పోలీసువ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బి.గోవిందు, సిపిఐ డివిజన్ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐటియుసి నాయకులు ఈశ్వరయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజి పాల్గొన్నారు.

## చాబాల గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించండి ..

మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి విజ్ఞప్తి

**విశాలాంధ్ర-ఉరవకొండ :** వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో స్వాగతం బోర్డు నుండి హై స్కూల్ వరకు 800 మీటర్లు సిసి రోడ్డు ఏర్పాటుకు రోడ్ల భవనాలు జడ్పీ నిధులు కేటాయించడానికి సహకరించాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలో క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్లో మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగమూర్తి, ఎస్.మహేష్, చంద్రశేఖర్, రాంబాబు, బోయ మూర్తి ఎల్లప్ప నర్సింహులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి

కలెక్టర్ వినోద్ కుమార్.వి

**విశాలాంధ్ర-అనంతపురం :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లను త్వరితగతిన, పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి ముఖ్య మంత్రి అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను పరిశీలించడానికి వస్తున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై క్షేత్రస్థాయి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ప్రాంతాలలో ఎక్కడా చెట్లను తొలగించరాదని, న్యాచురల్‌గా ఉండాలని, అనవసరమైన ఖర్చులు చేయరాదని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అనవసర బ్యారికేడ్లు ఏర్పాటు చేయరాదని, అలాగే సభా ప్రాంగణంలో ఆ గ్రామానికి చెందినవారే ఉండే విధంగా చూడాలని, 14 నియోజకవర్గాల పరిధిలో ఒక్కొక్క నియోజకవర్గ నుండి 10 మంది ఆయకట్టు లబ్ధిదారులు, 3000 మంది మాత్రమే వచ్చే విధంగా చూడాలనిపీడీ డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. హెలిప్యాడ్ వద్ద బ్యారికేడ్‌ను, టెంట్, టెంపరరీ టాయిలెట్స్‌ను అధికారులతో సమన్వయం చేసుకొని వాటిని పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. తాగునీరు, బయోస్టాయిలెట్స్‌ను హెలిప్యాడ్ సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చూడాలని, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని, డిస్ట్రిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారు ప్రోటో కాల్ అరేంజ్మెంట్స్, బ్లాక్ కమాండోస్, స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్‌లకు నిబంధనల ప్రకారం ఏర్పాట్లను చూసుకోవాలని, శానిటేషన్ పనులను గుత్తి, గుంతకల్ మున్సిపల్ కమిషనర్లు డిపిఓ ఇంచార్జిగా ఉంటారని, గ్రీవెన్స్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు బస చేయడానికి గుంతకల్లులో ఏర్పాట్లు చేయాలని గుంతకల్లు గుత్తి తహసీల్దార్లను ఆదేశించారు. అత్యవసర మందులను, డాక్టర్లను, నర్సులను, అంబులెన్సులు, 108 వాహనాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్వో, జిజిహెచ్ మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బందికి హెలిప్యాడ్, కాన్వాయ్, సభా ప్రాంగణం వద్ద తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వీసీలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ పాల్గొన్నారు.

### లోటుపాట్లు ఉండరాదు..

**విశాలాంధ్ర-ఉరవకొండ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జేసీ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద హెలిప్యాడ్, హెచ్ఎన్ ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను, గ్రామసభ వద్ద ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ బ్రిడ్జి వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, గ్రామసభ ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకోవాలని, శానిటేషన్, తాగునీటి ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీఓలు కేశవ నాయుడు, శ్రీనివాస్, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిఎల్డివోలు లలితాబాయి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలందక నిరాశలో లబ్ధిదారులు

**విశాలాంధ్ర-గుంతకల్లు :** బీసీ కార్పొరేషన్ రుణాలు అర్హులైన వారికి అందక నిరాశకు గురయ్యారని, వారి సమస్య పరిష్కరించేంత వరకు పోరాడుతామని చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి.లింగమయ్య అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య గుంటకల్ రూరల్ మండలం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రఘు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు సి లింగమయ్య, గుంతకల్ నియోజక వర్గం సిపిఐ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, గోపీనాథ్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా అందరికీ రుణాలు ఇస్తామని బీసీలను దారుణంగా మోసం చేశారన్నారు. అధికార పార్టీ జోక్యంతో ఉన్న వాళ్లకు మాత్రమే రుణాలు కేటాయించారన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా రజక,నాయి బ్రాహ్మణ, కుమ్మరి, వడ్రంగి, గీత కార్మికులు చేనేత కార్మికులు, మత్స్య కార్మికులు, మేదర్లు రకరకాల వృతులు ఆధారపడి ఉన్న వారందరికీ నిరాశ మిగిలిందన్నారు. గత జగన్ ప్రభుత్వం ఐదేళ్లు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్లకు నిధులివ్వక ఈ వర్గాల ప్రజల్ని మోసం చేసిందని, కూటమి ప్రభుత్వం కూడా అదే పంథాలో ప్రజల్ని మోసం చేస్తున్నదన్నారు. చేతివృత్తిదారులకు, ప్రభుత్వం పరిష్కరించేంతవరకు పోరాడాలన్నారు. అనంతరం రూరల్ మండలం చేతివృత్తుదారుల సమైక్య నూతన కమిటీ ఎన్ను కున్నారు గౌరవాధ్యక్షులుగా పి.రాము రాయల్, అధ్యక్షులుగా. కె.గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.గురు స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆదినారాయణమూర్తి, ఉపాధ్యక్షులుగా సుధాకర్, గోపాల్, రామాంజనేయులు, చింతకుంట ఈరన్న, సహాయ కార్యదర్శులుగా. సంగమేష్, సురేంద్ర, నూతన కమిటీ సభ్యులుగా 21 మంది సభ్యులు. సంగమేశ్వర్, గంగాధర్, సుధాకర్, ఈరన్న, ఆదినారాయణ, రాముడు, వేణుగోపాల్, రామ్మోహన్, రాంబాబు, రాము, అమ్రేష్, గోపాలకృష్ణ, వెంకటేష్‌లను ఎన్నుకున్నారు.

## విద్యతో వ్యాపారం చేస్తున్న చైతన్య సంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎదుట ధర్నా

**విశాలాంధ్ర-అనంతపురం క్రైం :** జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్ల ఫీజుల దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని కోర్ట్ రోడ్డు దగ్గర ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హనుమంత నాయుడు, కుల్లాయి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపే శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఇప్పుడు చేసుకుంటే ఒక ఫీజు జూన్ లో చేసుకుంటే ఒక ఫీజ్ అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని మండిపడ్డారు. పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఒకటవ తరగతికి 9,000 నుంచి రూ.15 వేల వరకు పుస్తకాలు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. వేల రూపాయలకు పుస్తకాలు అమ్ముతున్నారని మండిపడ్డారు. టెక్నో సి బ్యాచ్, ఐకాన్, ఐపిఎల్, ఎంపీఎల్, ఒలంపియాడ్ ఈ టెక్నో గ్రూపుల పేర్లతో లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని అన్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఫీజు నియంత్ర కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్, వెంకట్ నాయక్, చందు ,నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్, ఉమామహేష్ కోశాధికారి నాని, సహాయ కార్యదర్శి, సమీర్, ప్రవీణ్, ఆశిష్ సుఫియాను, గణేష, కెవిఆర్ బాబు, తరుణ్ వరుణ్, కార్తిక్, మురళి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఏపీ ఈసెట్ పరీక్ష

**విశాలాంధ్ర -జెఎన్టియుఏ:** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్ పరీక్ష 2025 మంగళవారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షను నిర్వహించారు. పరీక్ష కేంద్రాలను చైర్మన్, వీసి ఆచార్య హెచ్. సుదర్శన రావు, కన్వీనర్ ఆచార్య బి.దుర్గా ప్రసాద్, ఆచార్య భానుమూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ. పరీక్ష రెండు రాష్ట్రాలలో కలిపి 35,187 మంది రిజిస్టర్ చేసుకోగా 34,228 మంది విద్యార్థులు 97.27 శాతం శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 33,861 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 32,956 మంది విద్యార్థులు 97.33% శాతం హాజరయ్యారని తెలిపారు. తెలంగాణలో 1326 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 1272 మంది విద్యార్థులు హాజరయ్యారని, 95.93 శాతం హాజరయ్యారని తెలిపారు. అనంతపురం జిల్లాలో 2,538 నమోదు చేసుకోగా 2,448 మంది విద్యార్థులు హాజరైనారని 96.45 శాతం నమోదైందని కన్వీనర్ ఆచార్య దుర్గాప్రసాద్ తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షను సజావుగా చేపట్టారు.

## ఆర్‌డీటీని కాపాడడం.. చంద్రబాబుతోనే సాధ్యం

లేకుంటే గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలకు సిద్ధం

మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయ కర్త పిడి రంగయ్య

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్:** అనంతపురం జిల్లాలో కరువు బారిన పడిన పేద ప్రజలను ఆదుకొని వారిని ఉన్నత స్థాయికి తీసుకొచ్చిన ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ నెపంతో అడ్డుకుంటుందని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, వైసీపీ నాయకుడు ఉమామహేశ్వర్ నాయుడులు ఆరోపించారు. భవిష్యత్తులో అనంతపురం జిల్లాలో లక్షలాది కుటుంబాలు పేదరికంలో కురుకుపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో పాటు ఆర్డిటి సేవలు పేద ప్రజలకు అందితే ఆ కుటుంబాలు బాగుపడుతున్నాయని గుర్తు చేశారు. విదేశీ నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కఠిన ఆంక్షలను ముఖ్యమంత్రి చంద్రబాబు శక్తి సామర్థ్యాలతో తొలగించే అవకాశం ఉందని ఆ దిశగా ఆలోచించాలని సూచించారు. అనంతపురం జిల్లాలో స్కూళ్లు, ఆసుపత్రులు కులాలకు అతీతంగా సేవలందిస్తున్నాయని అవన్నీ మూతపడుతున్నాయని ఆవేదన చెందారు.ఆర్డిటిని కాపాడడం.. చంద్రబాబుతోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలారా మేల్కోండి ఆర్డిటి లాంటి సంస్థ మూతపడితే పేదలకు భవిష్యత్తు లేదని వేడుకున్నారు. ఆదానీ లాంటి కార్పొరేట్ శక్తులు వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని కాజేసుకుపోతున్నా ఊరుకుంటూ.. పేదలకు సేవలందిస్తున్న ఆర్‌డీటీ సంస్థపై ఎందుకు పగబడుతున్నారని ప్రశ్నించారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలకు సిద్ధమన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బోయ తిప్పేస్వామి, మండల కన్వీనర్లు గోళ్ళ సూర్యనారాయణ, కమ్మదురు మండలం కన్వీనర్ హనుమంతు, పట్టణ కన్వీనర్ సుధీర్, ఎర్రంపల్లి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

### ఆర్‌డీటీ కోసం ప్రజా ఉద్యమం తప్పదు

**విశాలాంధ్ర-శెట్టూరు :** ఆర్‌డీటీకి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్సీఆర్ఎ) రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేయకపోతే ప్రజా ఉద్యమం తథ్య మని మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైసీపీ నాయకులతో కలిసి మంగళవారం మండల కేంద్రంలో ఉన్న ఫాదర్ ఫెరర్ విగ్రహం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సేవ్ ఆర్డిటి కార్యాచరణలో భాగంగాత్వరలో చేపట్టే బైక్ ర్యాలీసంబంధించిన రూట్ మ్యాప్‌ను పరిశీలించారు.

## సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు

మంత్రి పయ్యావుల కేశవ్

**విశాలాంధ్ర-అనంతపురం:** అనంతపురం రాంనగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నిర్వహించారు. వివిధ రకాల ప్రజా సమస్యలపై జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతిపత్రాలను మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. స్వీకరించిన అర్జీలకు ఎలాంటి ఆలస్యం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉపాధ్యాయ అభ్యర్థులకు గ్రాండ్ టెస్టులు

**విశాలాంధ్ర-రాయదుర్గం :** డిఎస్సీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల్లో అధిక మంది ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలియచేశారు. రాయదుర్గం పట్టణంలోని స్వగృహంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేషబాబు ఆధ్వర్యంలో మును పెన్నడూ లేని విధంగా దాదాపు 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగుల్లో ఉద్యోగ భద్రత పట్ల ఓ నమ్మకం ఏర్పడింది. ఈనేపథ్యంలో దాదాపు 14 మంది అత్యుత్తమ భోదకులచే వంద రోజుల పాటు 400 మందికి టెట్, డిఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇప్పించామన్నారు. టెట్ పరీక్షలో 208 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. శిక్షణ పొందిన వారందరికీ ఈనెల11 నుండి జూన్ 4వ తేదీ వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 గ్రాండ్ టెస్టుల నిర్వాహణకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా ఏ పరీక్ష ఏ రోజు నిర్వహించేది తెలియ చేస్తామన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

**బసవతారకం కెన్సర్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత నిర్ధారణ పరీక్షలు..** ఇండో అమెరికన్ బసవతారకం స్మారక కేన్సర్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో రాయదుర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 11న కేన్సర్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలియచేశారు. అవసరమైన వారు ఆరోజు ఉదయం 9 గంటలకు కనేకల్లు రోడ్ లోని ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్లలో తమ పేర్లు నమోదు చేసుకుని అక్కడే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## ఆర్టీసీ బస్సు బోల్తా..

**విశాలాంధ్ర-శెట్టూరు :** మండల పరిధిలోని కనుకూరు కరిడిపల్లి గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు బోల్తా పడింది ప్రయాణీకులు ఎలాంటి అపాయం లేకుండా ప్రాణాలతో బయటపడ్డారు రోజూ మాదిరిగానే మంగళవారం సాయంత్రం ఆ గ్రామాలకు బస్సువెళ్ళింది కరిడిపల్లి గ్రామ శివారల్లో మలుపు వద్ద ద్విచక్రవాహనం అడ్డురాగా డ్రైవర్ తప్పించే క్రమంలో బస్సు పల్టీ కొట్టిందని పోలీసులు తెలిపారు.

## అనంతపురం సర్వజనాసుపత్రిని 1,200 పడకలకు విస్తరిస్తాం..

సప్తగిరి క్యాంపర్ సేవా కార్యక్రమాలు భేష్..ఎమ్మెల్యే దగ్గుపాటి

**విశాలాంధ్ర-అనంతపురం :** అనంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా త్వరలో విస్తరిస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని జేఎన్టీయూ రోడ్ లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సప్తగిరి క్యాంపర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సప్తగిరి క్యాంపర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇప్పటికే సర్వజనాసుపత్రితో పాటు సిడి హాస్పిటల్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలలో 25 లక్షలతో ఆర్.ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడం రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వీల్ చైర్లు, ఫ్యాన్లు, కూలర్లు తదితర వాటిని అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మరోవైపు అనంతపురం సర్వజనాసుపత్రిలో అవసరమైన భవనాల నిర్మాణానికి 38 కోట్ల తో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, రవికాంత్ రమణ, రత్నమయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, సప్తగిరి క్యాంపర్ ప్రతినిధి హనీఫ్, ఆలంబన జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 7, మే 2025


# గృహ నిర్మాణ ప్రాజెక్టులను వేగవంతం చేయండి..

## కలెక్టర్ టీఎస్ చేతన్...

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** గృహనిర్మాణ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కలెక్టర్ టీఎస్ చేతన్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు గృహ నిర్మాణ పనులకు సంబంధించి పురోగతిపై హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో జూన్ 12 తేదీ నాటికి 10 368 ఇళ్లు పూర్తి చేయాలి, వాటిలో 7020 ఇళ్లు ఇంకా పూర్తి కాలేదు. గృహనిర్మాణ ప్రాజెక్టుల నిర్మాణానికి వేసవి అనుకూలంగా ఉన్నందున వారి లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. జూన్లో సామూహిక 'గృహ ప్రవేశం' నిర్వహించి, మూడు లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలనే ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రణాళికను గుర్తు చేశారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డీఈఈలు సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని ఆదేశించారు మండల స్థాయిలో కూడా సంబంధిత మండల అధికారులుఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవా లని తెలిపారు స్వర్ణాంధ్ర 2047 విజన్లో భాగంగా 2029 నాటికి అందరికీ ఇళ్లు నిర్మాణ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఎస్సీలకు- రూ.50 వేలు, బీసీలకు రూ.50 వేలు, ఎస్సీలకు రూ.75 వేలు, పి వి టి జిలకు రూ.లక్ష ఇప్పటివరకు 466 మంది లబ్ధిదారులు పై రుణాలు స్వీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, హౌసింగ్ డిఇలు, ఈఈలు, ఏఈఈ, సిఎల్టిసి అధికారులు పాల్గొన్నారు.

# మా భూములు మాకు రిజిస్టర్ చేసేవరకు కదిలేది లేదు..

## కొత్తూరు భూ బాధితులు నిరసన

**విశాలాంధ్ర-పెనుకొండ:** మండల కేంద్రంలోని రామ మందిరం స్ట్రీట్ లో నివాసి పద్మనాభరావు కుమారులు కృష్ణారావు ఇతర నలుగురు కలిసి రొద్దం మండలంలోని ఆర్ ఎల్ కొత్తూరు గ్రామం నందు వారి అనుభవంలో ఉన్న భూములను కొందరు రైతులకు నగదు తీసుకొని 2008 సంవత్సరం నుంచి అమ్ముకుంటూ వచ్చారు, ఈ భూములను రైతులకు అగ్రిమెంట్లు రాయించి ఇచ్చి స్వాధీనపరిచారు, ఇప్పుడు మరలా భూ యజమానులు కృష్ణారావు వారి సోదరులు ఉమ్మడిగా ఉన్న భూమిని వన్ బీ లు చేయించుకుని ఆ భూములను ఇతరులకు అమ్మివేశారు, కావున బాధిత రైతులు 10 మంది దాకా మంగళవారం వారి ఇంటి ముందు బైఠాయించి న్యాయం కావాలని మేము ఇచ్చిన డబ్బులకు భూములు అగ్రిమెంట్ రాయించి స్వాధీనం చేశారు కానీ రిజిస్టర్ చేయించక ఇతరులకు రిజిస్టర్ చేయించి , బ్రహ్మానంద రెడ్డి ద్వారా మా భూములలోకి ప్రవేశించి దౌర్జన్యం చేయిస్తున్నారని వాపోయారు, పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి పోలీస్ స్టేషన్కు కావాలని భాదితర రైతులను భూ యజమానులను ఎస్సై వెంకటేశ్వర్లు సమక్షంలో జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు బాధిత రైతులు జరిగిన అన్యాయాన్ని వారి దగ్గర ఉన్నటువంటి అగ్రిమెంట్లను కాఫీలను చూపించి అన్యాయం చేస్తున్నారని తెలిపారు, అనంతరం డీఎస్పి నర్సింగప్ప సమక్షంలో జరిగిన వివరాలను అడిగి తెలుసుకుని మీకు న్యాయం చేస్తామని రైతులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని భూ యజమానులకు కొంత సమయాన్ని కేటాయించి అంత లోపల మీరు మీ కుటుంబ సభ్యులు వచ్చి రైతులకు న్యాయం చేసే విధంగా సహకరించా లని ఒకరినొకరు దూషించుకుంటే బాగుండే పరిస్థితి ఉండదని కావున వీటిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు, కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ నాయకులు జాఫర్, మల్లికార్జున, వడ్డెర సంఘం నాయకులు శ్రీనివాసులు, ఎల్లప్ప, పల్లవ రాజు, నారాయణప్ప, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# జిజి హట్టిలో అతిసారతో బాలిక మృతి..

## వాంతులు విరేచనాలతో 24 మందికి అస్వస్తత,,

**విశాలాంధ్ర-రొళ్ల :** మండల పరిధిలోని జి.జి హట్టి గ్రామంలో అతిసారం సోకి దాదాపు 24 మంది వాంతులు విరేచనాలతో రెండు రోజులుగా రొళ్ల, మధుగిరి, సిరా, మడకశిర ఆసుపత్రిలో చేరి చికిత్సలు పొందుతున్నారు. సోమవారం రాత్రి నుండి ఎక్కువ మందికి వ్యాధి సోకినట్లు ప్రజలు చెబుతున్నారు. గ్రామంలో అమూల్య (10) అనే బాలిక ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతుంది అ బాలికకు సోమవారం మధ్యాహ్నం వాంతులు విరోచనాలు కావడంతో తల్లిదండ్రులు రొళ్ల ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు.రాత్రి ఎక్కువ కావడంతో చికిత్స కోసం ఉదయం కర్ణాటక రాష్ట్రం సిరా పట్టణంలోని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వెంటనే స్పందించి అధికారులు ప్రజా ప్రతినిధులు ఆర్డీవో ఆనంద్ కుమార్,డిపిఓ సమతా,డి.ఎల్.డి.ఓ శివ నారాయణ రెడ్డి,డిఎం.అండ్ హెచ్.ఓ పైరోజ్ బేగం,డి.ఐ.ఓ శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ డిఎం.అండ్ హెచ్.వో మంజువాణి తహసీల్దార్ షేక్షావలి ఎంపీడీవో రామారావు వైద్యాధికారులు సౌందర్య శివానందప్ప, ఆర్ఐ గిరియప్ప, పంచాయతీ కార్యదర్శులు శ్రీనాథ్, వీఆర్ఓలు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ఆహార నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య చికిత్సలు అందించారు గ్రామంలో రెండు బోరు బావులు ఉండగా ఒక బోరు బావి నుండి కొందరు నీటిని వినియోగిస్తున్నారు మరికొందరు దగ్గరలో ఉన్న రైతుల బోరుల నుండి నీటిని వినియోగిస్తున్నామని ప్రజలు తెలిపారు. ఆ నీటిని కూడా అధికారులు తీసుకొని శాంపుల్కు పంపమన్నారు. అతిసారికి గల కారణాలను తెలియాల్సిఉంది. నాలుగు రోజుల క్రింద గ్రామంలో నాలుగు పెళ్లిళ్లు గ్రామ దేవత ఉత్సవం నిర్వహించారు. అతిసారా సోకిందని ప్రజలు చర్చించుకుంటున్నారు నాయుకులు మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.యన్ గురుమూర్తి తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కే ఈరన్న,క్లస్టర్ ఇంచార్జ్ భరత్, కోఆర్డినేటర్ రామకృష్ణ, తదితరులు ఉన్నారు..

### ప్రైవేట్ వైద్య క్లీనిక్ సీజ్

మండల కేంద్రంలోని శని మహాత్మ దేవాలయం వెనకాల నిర్వహిస్తున్న ప్రైవేట్ క్లినిక్ను మంగళవారం రెవిన్యూ, వైద్యశాఖ అధికారులు సిజ్ చేశారు. జి.జి హొట్టి గ్రామంలో సోకిన అతిసార వ్యాధిగ్రస్తులు అమూల్యకు సోమవారం సైలెన్,ఇంజక్షన్లు ఇవ్వడం మూలంగా ఆమెకు వ్యాధి నయం కాక మరింత ముదిరింది అమూల్యకు మరింత వ్యాధి తీవ్రత కావడంతో ఆ బాలిక మృతి చెందింది.ఈ విషయాన్ని పరిగణ లోకి తీసుకున్న అధికారులు ఆమె మృతికి ప్రైవేట్ క్లినిక్ నిర్వాహకులే కారణమని నిర్ధారించి సదరు ప్రైవేట్ క్లినిక్ను సీజ్ చేసామన్నారు.

# ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

## పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలి
## వ్యకాసం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప

**విశాలాంధ్ర-కదిరి :** ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి. కదిరప్ప డిమాండ్ చేశారు.మంగళవారం నల్లచెరువు మండలం బొమ్మిరెడ్డిపల్లిలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేసే ఉపాధి కూలీలకు కనీసం సంవత్సరానికి నెల రోజులు పని దినాలు కల్పించడం లేదన్నారు. మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలలో ఇప్పటికీ పనులు మొదలు పెట్టలేదని అన్నారు. ఉపాధి పనికి వెళ్లడానికి కూలీలు సిద్ధంగా ఉన్న పని కల్పించడంలో ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వల్లే ఉపాధి కూలీలకు పని కల్పించడంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం విఫలం అయ్యారన్నారు. కూలీలంతా ఈ చట్టాన్ని కాపాడు కోవడం కోసం భవిష్యత్తులో పని దినాలు, కూలి రేట్లు, పనిముట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్, సమ్మర్ అలవేన్స్ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి రమణ జిల్లా కౌన్సిల్ కొండయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మనోహర్ శివశంకర్ ఉపాధి పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి ..

**విశాలాంధ్ర-ధర్మవరం :** కార్మిక చట్టాలను కార్మికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం బత్తలపల్లి రోడ్డు, వేల్పుమడుగు క్రాస్ వద్దగల జేఆర్ సిల్క్ యూనిట్లో నందు మే డే వారోత్సవాలలో భాగంగా హైకోర్టు ఆదేశాల మేరకు కార్మికులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు కార్మికులకు చట్టపరంగా రావాల్సిన వాటిని అమలు చేస్తున్నామని, ఏదైనా మీకు సమస్య ఉత్పన్నమైనప్పుడు మాకు తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు. ఆ కంపెనీలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లేబర్ ఆఫీసర్ నరేష్ మాట్లాడుతూ కార్మిక చట్టాలు, వాటి ఉపయోగాలు, ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో లాయర్ బాలసుందరి, జే ఆర్ సిల్క్ యూనిట్ మేనేజింగ్ డైరెక్టర్ జింకా రామాంజనేయులు, పారా లీగల్ షమీర్ భాష, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వభూపాల, సింహ వాహనాలలో ఊరేగిన చెన్నకేశవుడు..

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు మూడవ రోజు దాతలు, భక్తులు ఆలయ ఈవో వెంకటేశులు, అడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం సర్వ భూపాల వాహనము, సాయంత్రం సింహ వాహనానికి అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, చక్రధర్లు ప్రత్యేక అర్చనలు, చక్కటి అలంకరణ గావించారు. వాహనానికి ఉభయ దాతలుగా రంగన్న అచ్చప్ప అండ్ సన్స్, జూజారు సత్య ప్రభా, సురేష్, రాధా, నీలూరి శ్రీనివాసులు, శ్రీధర్, మనీషా, పుట్లూరు కుల్లాయప్ప అండ్ సన్స్, జగ్గా నాగరాజు, హరిణి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. సాయంత్రం సింహ వాహనానికి ఉభయ దాతలుగాఅడ్డగిరి గోపాల్, అడ్డగిరి విశ్వనాథ్, కీర్తిశేషులు చుక్కలూరు సోలిగాళ్ళ నాగమ్మ, ఆంజనేయులు అండ్ సన్స్, కమ్మ శేషన్న జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పట్టణ వీధుల్లో స్వామివారిని ఊరేగించారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# గణితంలో మెలకువలపై అవగాహన

**విశాలాంధ్ర-ధర్మవరం :** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో 8వ రోజు గణితముపై మెలకువలను, శిక్షణ ఇచ్చామని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. చదువుతో పాటు గణితంలో మెలుకువలను తెలుసుకున్నప్పుడు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ధ్యాన యోగ శిక్షణ ఇచ్చామన్నారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తా యని తెలిపారు. కార్యక్రమంలో రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

# దాడి తోటలో కార్డెన్ సెర్చ్

**విశాలాంధ్ర తాడిమర్రి :** మండల కేంద్రంలోని దాడితోట గ్రామంలో మంగళవారం ఎస్పీ శ్రీమతి వీ రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామ్ రావు తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి, పోలీస్ సిబ్బంది గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సైబర్ క్రైమ్స్ ఉమెన్ ఎగైనెస్ట్ క్రైమ్ రోడ్ సేఫ్టీ గ్రామాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సాధించి కొన్ని ఇళ్లు, గడ్డివాములను సోదా చేశారు. గొడవలకు దూరంగా ఉండాలని, విద్యార్థిని విద్యార్థులకు మంచి అలవాటు నేర్పించాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు

# వృద్ధాశ్రమంలో యువ పారిశ్రామిక వేత్త పుట్టినరోజు వేడుకలు

**విశాలాంధ్ర-అమడగూరు:** మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలోని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో మంగళవారం యువ పారిశ్రామిక వేత్త కడపల శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వృద్ధుల సంక్షేమం కోసం ఆశ్రమానికి ఆమడగూరు ఉప సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ పుట్టినరోజు జరుపు కుంటున్న తనకల్లు మండలం కడపల వారి పల్లి గ్రామానికి చెందిన కడపల శివగంగారెడ్డి తనయుడు యువ పారిశ్రామికవేత్త కడపల శ్రీకాంత్రెడ్డి వృద్ధాశ్రమానికి మూడేళ్ల నుంచి ఆశ్రమ వృద్ధుల సంక్షేమం కోసం ఎంతో సహాయ సహకారాలు అందిస్తు న్నారని ఆమె తెలిపారు.

# వ్యవసాయ పరికరాల పంపిణీ

**విశాలాంధ్ర-అమరాపురం :** మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గతంలో డబ్బులు కట్టిన రైతులకు స్ప్రేయర్లను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు 26 హెచ్టిపి స్ప్రేయర్లు రావడం జరిగిందని వారికి పంపిణీ చేశామన్నారు. మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ విస్తరణ అధికారి అమర్నాథ్ రైతు సేవ కేంద్రాల అధికారులు రంగనాథ్, పవిత్ర, మహాలక్ష్మి పాల్గొన్నారు

# పత్రికా ప్రకటన

## డాక్యుమెంట్ పోయినది..

అనంతపూర్ టౌన్ రంగస్వామి నగర్కు చెందిన మహమ్మద్ బుడన్ సబ్ s/o లేట్ ముస్తఫాకు చెందిన ఇంటి స్థలంకు చెందిన డాక్యుమెంట్ నెంబర్ 3043/2020 అను డాక్యుమెంట్ పత్రాలు మరియు ఎలుకూరి నాగ మధుసూదన్ రావు s/o కిష్టన్న కర్నూలు జిల్లా, మండలం గ్రామం జూపూడి బంగ్లాకు చెందిన డాక్యుమెంట్ నెంబర్ 3043/2020 వీరిద్దరి డాక్యుమెంట్లు రెండు రోజుల క్రితం శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లిలో పెద్దమ్మ గుడి సర్కిల్ జిరాక్స్ సెంటర్ యందు పోగొట్టుకుపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల 9985355689 నెంబర్కు సంప్రదించగలరు.

# ఏఐటీయూసీ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక..

**విశాలాంధ్ర-హిందూపురం :** పట్టణంలోని ఎంజీఎం మైదానంలో ఏఐటీయూసీ గుర్నాథ్ సర్కిల్ ఆటో యూనియన్ నూతన కమిటీ ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు వేమయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు, సంఘటిత కార్మికులు కలిసి ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో మంచి పేరు, గుర్తింపును తెచ్చుకోవాలని, సీరియల్ పాటించాలని తాగి బండి నడుపుకుండా ఉండాలని, యూనిఫామ్స్ కొత్తగా ధరించాలని తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా లేపాక్షి షబ్బీర్, కార్యదర్శిగా రఫిక్, కోశాధికారిగా హిందూపురం షబ్బీర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, అక్రమ్, ముబారక్, చిలమత్తూరు, షేక్షా, సహాయ కార్యదర్శిలుగా రహమతుల్లా, జహీర్, సాదిక్ కమిటీ మెంబర్లుగా ఈశ్వర్, నూరుల్లా, తన్వీర్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతిరెడ్డి, అధ్యక్షులు జబివుల్లా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, ఆటో యూనియన్ తాలూకా అధ్యక్షులు సమీవుల్లా, కార్యదర్శి నౌషద్, ఉపాధ్యక్షులు అన్సర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహామూర్తి, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే కందికుంట ..

**విశాలాంధ్ర-కదిరి:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నెరవేర్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో స్మశాన వాటికలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని ఆయన దృష్టికి తీసుకరాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఆరు మండలాలను గ్రామీణ ప్రాంతాలతో పాటు కదిరి మండలం రూరల్ పరిధిలోని 29 గ్రామాలలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నారాయణ సహకారంతో త్వరలో పూర్తి చేస్తామన్నారు.

# వైభవంగా పోతలయ్య జాతర

**విశాలాంధ్ర-చిలమత్తూరు :** చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని కాపు చెన్నంపల్లి గ్రామంలో మంగళవారం అంగరంగ వైభవంగా పోతులయ్య జాతర గ్రామ పెద్దలు గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు. అర్చకులు లింగప్ప స్వామి వారిని తెల్లవారుజాము నుండి ప్రత్యేకంగా వివిధ రకాల పుష్పాలతో, ఆభరణాలతో అలంకరించి, అభిషేకాలు అర్చనలు చేశారు గ్రామ ప్రజలు ఉపవాస దీక్షతో జ్యోతల ఉత్సవం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# చంటి బిడ్డలకు అన్నం తినిపిస్తూ వినూత్న రీతిలో సిహెచ్ఓల నిరసన

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** సిహెచ్వోలు చంటి బిడ్డలకు అన్నం తినిపిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. మంగళవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం 9వ రోజు కొనసాగింది. నిరసనకారులతో పాటు చిన్నారులు సైతం నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ఓలు మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు తీర్చేంత వరకు ఈ నిరవధిక సమ్మె విరమించేది లేదన్నారు. పనిచేసిన దానికి తమకు రావలసినదే అడుగుతున్నామని కొత్తవేమీ అడగట్లేదని మహిళా సిహెచ్ఓలు తెలిపారు. తమతో పాటు తమ బిడ్డలు కూడా ఇబ్బందులు పడుతున్నారని, వేసవి సమయంలో తమను ఇబ్బంది పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓలు కార్తీక్ రెడ్డి, విజయ్ భాస్కర్, అరుణబాయి, జరిన్ తాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ బాలికల వికాసంపై అవగాహన

**విశాలాంధ్ర-హిందూపురం :** హిందూపురం రూరల్ పరిధిలోని బస్ బసవన్నపల్లి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం కౌమార బాలికల సాధికారత వేసవి శిబిరాన్ని కిరీకెర టు సచివాలయ మహిళా పోలీస్ కళావతి, ఏఎన్ఎం షఫీ ఉన్నిసా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సూపర్వైజర్ అనిత జయమ్మ మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి 18 ఏళ్లలోపు బాలికలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 11 సంవత్సరాల నుండి 18 ఏళ్లలోపు బాలికలు గ్రూపులుగా చేసి వారికి ఈ సమయంలో వచ్చే శారీరక, మానసిక మార్పులను గురించి తీసుకోవాల్సిన ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కౌమార విద్య పోక్స్ చట్టం వివాహ నిషేధ చట్టం యోగ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు తుంపర్తి పరమేష్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. వీరు గతంలో టిడిపి పార్టీలో ఉంటూ మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ దగ్గర అనుచరుడుగా వ్యవహరించారు. దీంతో టీడీపీకి బిగ్ షాక్ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే కనుముక్కల సానే చెన్నారెడ్డి కుమార్తె రాప్తాడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సానే ఉమారాణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పురోగతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# తల్లిదండ్రుల ఆశీస్సులే పిల్లలకు బంగారు భవిష్యత్తు

**విశాలాంధ్ర-ధర్మవరం:** తల్లిదండ్రుల ఆశీస్సులే కుటుంబంలో ఉన్న పిల్లల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావడంతో పాటు చక్కటి ఆరోగ్యాన్ని పొందుతారని డాక్టర్ వివేక్, సోలి గాళ్ళ వెంకటేశులు, సత్యసాయి సేవా సమితి కన్వీనర్లు నామా ప్రసాద్, సాంబశివుడు తెలిపారు. పుట్టపర్తి సాయిబాబా తల్లి ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలను పట్టణంలోని సాంస్కృతిక మండలిలో బాలవికాస్, శ్రీ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. 100 మంది తల్లిదండ్రులకు వారి పిల్లలు సాంప్రదాయ పద్ధతిలో పాదాలకు పూజలు నిర్వహించారు. 25 మంది ఏక కంఠంతో దుర్గా సూక్తం ఆలపించడం ఆకట్టుకుంది. విద్యార్థులందరికీ ప్రశంసాపత్రాలు ముఖ్యఅతిథులు అందజేశారు. బాలవికాస్ జిల్లా కోఆర్డినేటర్ ఆదిలక్ష్మి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శేషాచారి, సేవాదళ్ సహ కోఆర్డినేటర్ పద్మ పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ దేవతల ఉత్సవాలు

**విశాలాంధ్ర-అగళి :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం రత్నగిరి కొల్లాపురి మహాలక్ష్మి, అట్టి మారెమ్మ దేవత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో హారతులు మోస్తూ మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు ఇనగలూరు గ్రామంలో కూడా కొల్లాపురి మహాలక్ష్మి దేవి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుపు కున్నారు. అన్నదానం నిర్వహించారు.

# తప్పిపోయిన బాలుడు బావిలో శవమై తేలాడు..

**విశాలాంధ్ర-నంబులపూలకుంట :** దాసరి వాండ్లపల్లిలో సోమవారం అదృశ్యమైన బాలుడు అఖిల్(7) మంగళవారం గ్రామ సమీపం లోని ఎర్రగుంత బావిలో శవమై తేలినట్లు ఎస్సై వలి బాషా తెలిపారు.ఎస్సై తెలిపిన సమాచారం మేరకు సోమవారం స్నేహితులతో ఆడుకోవడానికి వెళ్లిన అఖిల్ కాలు జారి బావిలో పడి ఉంటాడని,ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో నీటిలో మునిగి చనిపోయివుంటాడని తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించా మని తెలిపారు. వేసవి సెలవుల దృష్ట్యా పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని, ఒంటరిగా బావులు, చెరువుల దగ్గరికి పంపరాదని సూచించారు.

# పొడి విత్తనాలతో అనేక లాభాలు

**విశాలాంధ్ర-బుక్కపట్నం :** వర్షాకాలం ముందు పొడి విత్తనాలు దుక్కిలోకి చల్లడం వలన రైతులు అనేక లాభాలు పొందవచ్చని ఏడి సనావుల్లా తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మారాల గ్రామం నందు ప్రీ మాన్సూన్, డ్రై షోయింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ముందు రైతులు తమ పొలాలలో దుక్కిలో ఐదు రకాల ప్రధాన పంటలతో పాటు 20 రకాల వివిధ పంట గింజలను కలిపి చెల్లాలని, తొలకరి వర్షం కురిసిన వెంటనే విత్తనాలు మొలకెత్తడంతోపాటు, సూక్ష్మజీవులు పెరగడం, నేల తేమగా ఉండడం ఆరోగ్యంగా ఉండడంతో రైతులకు ఆదాయం ఉంటుందని తెలిపారు. అలాగే భూసార ఆధారిత ఎరువులు వాడకం పథకం కింద మట్టి నమూనా సేకర విధానం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సతీష్ బాబు, ఆర్బికే సిబ్బంది బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీ సేవలకు అంతరాయం లేకుండా చూడాలి

**విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత నాలుగు దశాబ్దాలకుపైగా పేదల అభ్యున్నతి కోసం కూడు, గూడు, వైద్యం, ఉన్నత విద్య లాంటి ఎన్నో సేవలు అందించిన ఆర్డిటి సంస్థ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన కొత్త నిబంధనలు ఆర్డీటి సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభవాన్ని ఎదుర్కోంటుందని కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ సంస్థకు విదేశాల వస్తున్న విరాళాల విషయంలో ప్రత్యేక మినయింపు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాలు మంగళవారం డిప్యూటీ తహసిల్దారు శ్రీనివాసులరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆర్డిటి సంస్థ సేవలు కొనసాగించాలంటే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఎంఈఎఫ్ నాయకులు వై.నరసింహులు, రమణ, ఉపాధ్య క్షులు, అశోక్, వై.లక్ష్మీపతి, మాజీ సర్పంచ్, వెంకటరమణ, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, పొరాటాల శ్రీరాములు, మైనారిటీ నాయకుడు షబ్బీర్ బాష, గంటా శ్రీనివాసులు, డాక్టరు కిష్టప్ప, మాజీ డీలరు రామాంజి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో విజయ దుందుభి

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ అయిదవ సెమిస్టర్ ఫలితాలలో విజయదుందుభి మోగించారు. కళాశాల కరెస్పాండెంట్ చాంద్ భాష, ప్రిన్సిపాల్ ఫణికుమార్ మాట్లాడుతూ బీఎస్సీ, బీకాం, బిబిఏలో ఎస్.మౌనిక 91 శాతం, డి శ్వేత 87 శాతం, ఎస్ నహీదా 87 శాతం, ఈ. పార్థసారథి 86 శాతం, ఏయు. వెన్నెల, జి.ల్లప్రేమ్ కుమార్, ఎస్.సాహింస్కాన్లు 84 శాతం, ఎం.నంద సాయినాథ్, ఎస్.గౌసియా, ఎస్.ముఖేష్రెడ్డి 82 శాతం, పి.మంజుల, ఈ.యశస్విని 81 శాతం, ఎం.లావణ్య, పి.జగదీష్, సి. జై కృష్ణ, బి.రమ్యశ్రీ, బి. ప్రేమానువిత, పి. శ్రీనివాస్, పి.యాసిన్, ఎం. మోనిషా, జి. మేఘశ్యామ్, వి. మౌనిక వి నందు 80 శాతం, ఏ.శ్రీజ 79 శాతంతో విద్యార్థులు కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తెచ్చారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. బీఎస్సీ గ్రూపులో 94 శాతం, బిబిఏ గ్రూపులో 92 శాతం, బీకాం గ్రూపులో 86 శాతం నమోదు కావడం జరిగిందన్నారు.

ఐదవ సెమిస్టర్ ఫలితాలల్లో శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ తెలిపారు. బిజెడ్సిలో గౌరీప్రియ 90 శాతం, మాధవి దేవి 90 శాతం, భావన 88 శాతం, జ్యోతి 88 శాతం, బీకాం నందు వంశీ 83 శాతం, షాహిద్ 83 శాతం, చందుమణి 80 శాతం, రజాక్ 80 శాతం, బీబీఏలో ఉమర్ ఫరూఖ్ 80 శాతం, షాహిద్ 78 శాతం మార్కులను సాధించారని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 7, మే 2025

## ఏటి గంగమ్మ జాతరకు రూ. 81 వేల విరాళం

**విశాలాంధ్ర తలుపుల :** స్థానిక పంచాయతీలో ఎగువపేటలో నిర్వహిస్తున్న ఏటి గంగమ్మ జాతరకు ఆలయ కమిటీ సభ్యులకు రూ.81 వేలు తలుపుల వైసీపీ ఉప సర్పంచ్ డి.కె బాబు విరాళం అందజేశారు.

స్థానిక మండల కేంద్రంలో పంచాయితీ బలిజిపేట వాసులకు 21,000 వేలు ఎగువపేట వాసులకు 20,000 వేలు అదేవిధంగా కుమ్మరపేట వాసులకు 20000 మెయిన్ బజార్ వాసులకు 20 వేలు తలుపుల ఉపసర్పంచ్ డీకే బాబు తన ఆఫీసు నందు అందజేశారు

అనంతరం డి.కె బాబును ఏటి గంగమ్మ కమిటీ సభ్యులు దృశ్యాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏటి గంగమ్మ కమిటీ సభ్యులు ఎగుపేట వాసులు, బలిజిపేట వాసులు, కుమ్మరపేట వాసులు పాల్గొన్నారు

## నూతన జడ్జికి అపూర్వ స్వాగతం పలికిన న్యాయవాదులు

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ లోని కోర్టు ప్రాంగణము నందు మంగళవారం సాధారణ బదిలీలలో భాగంగా పుట్టపర్తి నుంచి పెనుకొండ కు నూతనంగా విచ్చేసిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ కి సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్, మరియు పిన్సిపల్ సివిల్ జడ్జి బుజ్జప్ప గార్ల సమక్షములో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు, అధ్యక్షతన నూతనంగా విచ్చేసిన జడ్జికి ఘనంగా స్వాగతం పలికి, సన్మానము చేశారు,జడ్జి పుట్టపర్తి నుంచి ఇక్కడ బదిలీపై రావడం శుభపరిణామం అందరికీ తమరు పరిచయస్తుడని వక్తలు తెలిపారు, అదేవిధంగా సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్ మాట్లాడుతూ కేసులు త్వరితగతిన పరిష్కరించుటకు సహకరించాలి అని, అందరూ కలిసికట్టుగా పనిచేసుకుని కోర్టును అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.

అనంతరం మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, మాజీ బార్ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో జడ్జిలకు ఘనంగా సన్మానించి, విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు., న్యాయవాదులు వైస్ ప్రెసిడెంట్ అశ్వర్థ, జనరల్ సెక్రటరీ గొల్ల లక్ష్మి నారాయణ, శర్మ, నాగిరెడ్డి, జావీద్, గౌతమి, ప్రేమ, బాలాజీ, హరి తదితరులు పాల్గొన్నారు.

## 7 నుంచి ఇంట్యూషన్ ప్రాసెస్ ప్రజ్ఞాయోగ శిక్షణా కార్యక్రమాలు

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ లోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ హాలులో ఈనెల ఏడవ తేదీ నుంచి 17 రోజులపాటు ఉదయం 10 గంటల నుంచి ఇంట్యూషన్ ప్రాసెస్ ప్రజ్ఞ యోగ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ధర్మవరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీం సభ్యులు ఈశ్వరయ్య, మనోహర్, మణికంఠ, సాయికిరణ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక సంస్థ "ది ఆర్ట్ ఆఫ్ లివింగ్" గురుదేవ్ శ్రీ రవిశంకర్ స్థాపనలో ఏర్పడిన ఈ సంస్థ, 5 నుండి 18 సంవత్సరాల మధ్య వయసుగల పిల్లల కోసం ఈ శిక్షణా కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమం లో పిల్లల దృష్టి సామర్థ్యాన్ని పెంచేందుకు, ఒత్తిడిని తగ్గించేందుకు అంతఃప్రజ్ఞను అభివృద్ధి చేయడానికి గాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్సాహం ఉన్న ఆటలు, ఆసక్తి కలిగించే ప్రక్రియలు, శ్వాసాభ్యాసాలు, ధ్యానం వంటి పద్ధతుల ద్వారా రూపొందించబడింది అని తెలిపారు.

ఈ డెమోలో పిల్లలు కళ్లకు గంతలు పెట్టుకొని ఉన్నా, రంగులు, బొమ్మలు, అక్షరాలు గుర్తించే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తారు అని తెలిపారు. గత శిబిరాల్లో ఇది చూసిన తల్లిదండ్రులు ఆశ్చర్యపోయారు అని తెలిపారు. గురువు యొక్క శిష్యులు, ప్రియ శిష్యులు అయినటువంటి అనూప్ గురువు ఈ కోర్స్ ని టీచింగ్ చేయడానికి వస్తున్నారు అని తెలిపారు. అంతేకాకుండా ఇంట్యూషన్ అనేది సరైన సమయంలో సరైన ఆలోచన రావడం, ఈ శిక్షణ పిల్లల్లో స్పష్టత, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత ,మంచి నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది అని తెలిపారు.గతంలో పాల్గొన్న తల్లిదండ్రులు, ఈ శిక్షణ వల్ల వారి పిల్లల విద్యా అభ్యాసం, క్రీడా ప్రదర్శన, వ్యక్తిత్వ వికాసం, భావోద్వేగ స్థిరత్వం పరంగా గొప్ప మార్పులు వచ్చాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఒత్తిడిని తగ్గించడంలో, సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.మరిన్ని వివరాలకు ఫోన్: 9042070246, 9642254375 సంప్రదించాలన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తాం ..

**విశాలాంధ్ర-ఉరవకొండ:** విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్ జిల్లా పూర్వపు ప్రధాన కార్యదర్శి బి. హనుమప్ప, తెలిపారు. మంగళవారం రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా తాము ఈ ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం జీఓ 117 రద్దు చేసి ఉన్నత పాఠశాలలనుంచి 3,4,5 తరగతులు వెనక్కి తీసుకువస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోగా నేడు అదనంగా 1,2 తరగతులను కూడా ఉన్నత పాఠశాలలోకి కలపడం మోసం చేయడమేనన్నారు. సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని 12వ పీఆర్సీ కమిషన్ నియమించి, కరువు భత్యం 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ వారికి ఓపిఎస్ అమలు చేయాలన్నారు. పదోన్నతుల విషయంలో కూడా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. నిరసన ప్రదర్శన అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు కిషోర్, దాసరి పాండురంగ, రాజేష్, నాగేంద్ర, మనోహర్, అశోక్ కుమార్, శర్మస్వలి పాల్గొన్నారు.

## జీవో 77ను రద్దు చేయకుండా ఐసెట్ పరీక్ష నిర్వహిస్తే అడ్డుకుంటాం

**విశాలాంధ్ర-గుంతకల్లు:** కళాశాలలో పీజీ విద్యను అభ్యసించాలి అనుకునే పేద విద్యార్థులు పాలిట శాపంగా తయారైందినీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ అన్నారు.పట్టణంలోనే ఏబీవీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ శివరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 లో తీసుకువచ్చినటువంటి జీవో నెంబర్ 77 ప్రైవేట్ కళాశాలలో పీజీ విద్యను అభ్యసించాలి అనుకునే పేద విద్యార్థుల పాలిట శాపం గా తయారయ్యిందిని అన్నారు.ఆనాడు జీవో నెంబర్ 77 ఆమోదం లోకి వచ్చిన రోజు నుండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాము . నేటి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తాము ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని తాను చేసిన యువగలం పాదయాత్రలో చాలాసార్లు ప్రస్తావించారు. కాగా వారి ప్రభుత్వం వచ్చి 327 రోజులు గడిచినా ఇంకా జీవో నెంబర్ 77 గురించి పట్టించుకోకపోవడం విద్యార్థుల మీద ఉన్న చిత్తశుద్ధి ఎంత ఉందో అర్థమవుతుంది. మే 7న ఐసిఈటి ప్రవేశ పరీక్షలు జరగబోతున్నాయి. ఈ జీవో నెంబర్ 77 రద్దు చేయకుండా ఐసిఈటి పరీక్షలు నిర్వహిస్తే ప్రైవేట్ కళాశాలలో ఎంబిఏ, ఎంసిఏ చదవాలనుకునే పేద విద్యార్థుల పరిస్థితి ఏంటి అని అన్నారు. ఐసిఈటి పరీక్షలకు ముందే జీవో నెంబర్ 77 ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి లేనిపక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని ఉద్యమాలను చెయ్యడానికి అయిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వెనకడుగు వెయ్యదని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయికుమార్ నాయక్ , విజయ్, వంశి, చైతు, చరణ్,అరుణ్, మున్నా,పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

**విశాలాంధ్ర-కణేకల్లు :** కనేకల్ గ్రామంలో మంగళవారం 1983-84 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులంతా కలిసి బాలుర హైస్కూల్‌లో ఒకచోట చేరి వారి చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. యోగ క్షేమాలను తెలుసుకున్నారు. వారికి చదువు చెప్పిన గురువులను అందర్నీ ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో స్నేహితులందరూ కలిసి ఒక పండుగలాగా ఆనందంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి..

**విశాలాంధ్ర-అనంతపురం :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లను త్వరితగతిన, పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి ముఖ్య మంత్రి అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయా పురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను పరిశీలించడానికి వస్తున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై క్షేత్రస్థాయి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ప్రాంతాలలో ఎక్కడా చెట్లను తొలగించరాదని, న్యాచురల్‌గా ఉండాలని, అనవసరమైన ఖర్చులు చేయరాదని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అనవసర బ్యారికేడ్లు ఏర్పాటు చేయరాదని, అలాగే సభా ప్రాంగణంలో ఆ గ్రామానికి చెందినవారే ఉండే విధంగా చూడాలని, 14 నియోజకవర్గాల పరిధిలో ఒక్కొక్క నియోజకవర్గ నుండి 10 మంది ఆయకట్టు లబ్ధిదారులు, 3000 మంది మాత్రమే వచ్చే విధంగా చూడాలనిపీడీ డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. హెలిప్యాడ్ వద్ద బ్యారికేడ్‌ను, టెంట్, టెంపరరీ టాయిలెట్స్‌ను అధికారులతో సమన్వయం చేసుకొని వాటిని పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. తాగునీరు, బయో స్టాయిలెట్స్‌ను హెలిప్యాడ్ సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చూడాలని, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని, డిస్ట్రిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారు ప్రోటోకాల్ అరేంజ్మెంట్స్, బ్లాక్ కమాండోస్, స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్‌లకు నిబంధనల ప్రకారం ఏర్పాట్లను చూసుకోవాలని, శానిటేషన్ పనులను గుత్తి, గుంతకల్ మున్సిపల్ కమిషనర్లు డిపిఓ ఇంచార్జిగా ఉంటారని, గ్రీవెన్స్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు బస చేయడానికి గుంతకల్లులో ఏర్పాట్లు చేయాలని గుంతకల్లు గుత్తి తహసీల్దార్లను ఆదేశించారు. అత్యవసర మందులను, డాక్టర్లను, నర్సులను, అంబులెన్సులు, 108 వాహనాన్ని ఏర్పాటు చేయాలని డీఎంహెచ్వో, జీజీహెచ్ మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బందికి హెలిప్యాడ్, కాన్వాయ్, సభా ప్రాంగణం వద్ద తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వీసీలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర-ఉరవకొండ:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి మాతృమూర్తి మాతృశ్రీ ఈశ్వరాంబ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉరవకొండ పట్టణంలో స్వామి తమ అవతారాన్ని ప్రకటించిన దివ్య క్షేత్రంలో బాలవికాస విద్యార్థులు, మహిళా విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉదయం బాలవికాస్ పిల్లలచే ర్యాలీ, అనంతరం భజన మందిరంలో స్వామివారికి అష్టోత్తర పూజ అనంతరం బాలవికాస్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను అలరింపజేశాయి. తదుపరి సత్య సాయి సంస్థల ఉమ్మడి రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు దివంగత డాక్టర్ ఎస్ అంజనయ్య గారి కుమార్తెలు పారా రాధమ్మ, శ్రీలక్ష్మి, అల్లుడు లక్ష్మణరావు, మనవడు జయవర్ధన్, మనవరాలు సాయి లత చేతుల మీదుగా 80 మందికి పైగా మహిళలు పురుషులకు వస్త్ర దానం చేశారు. అనంతరం 200 మందికి పైగా నారాయణ సేవ నిర్వహించారు.

## అక్రమ మద్యం అమ్మకాల్లో ఏడుగురి బైండోవర్..

**విశాలాంధ్ర-అగళి :** మండలంలోని వివిధ గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వన్నేష్,రంగస్వామి, నాగరాజు, హనుమంతరాయ, రంగనాథ్, హనుమంత రాయప్ప, ఆషారాణిని మంగళవారం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు హెడ్ కానిస్టేబుల్స్ కెన్యా నాయక్ అనిల్ కుమార్ లు దాడి చేసి అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు. అనంతరం తాసిల్దార్ సుబ్బారావు ముందు హాజరు పరచగా వారిని బైండోవర్ చేసి లక్ష రూపాయలు పూచి కత్తుతో విడుదల చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మరల ఇదేవిధంగా ఎక్కడైనా అక్రమంగా మద్యం అమ్మిన జైలుకు పంపడం జరుగుతుందని మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. కష్టపడి పని చేసి జీవించాలని వృథాగా పోలీస్ కేసుల్లో ఇరుక్కొని భార్య బిడ్డలను వదిలి బలికావద్దని సూచించారు. అనంతరం పూచికత్తుపై విడుదల చేశారు.

## 8 నుండి ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన..

**విశాలాంధ్ర, అమరాపురం ..** మండల పరిధిలోని నడలుడం గ్రామం నందు ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఆంజనేయస్వామి నూతన దేవాలయం విగ్రహ పున ప్రతిష్ఠాపన మరియు శిఖర కలశ స్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నడలుడం. గ్రామస్తులు తెలిపారు. 8న గంగాపూజ, గణపతిపూజ, నవగ్రహారాధన, 9న స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన, కలశ స్థాపన హెూమం, 10న ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తిని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు, 11న ఆంజనేయ స్వామికి101 ఎడ పూజ భూతప్ప సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రతినిత్యం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యుత్ స్తంభాలకు కరెంట్ లైన్ లాగి ప్రమాదాలను అరికట్టండి

**విశాలాంధ్ర-గుంతకల్లు:** విద్యుత్ తీగలు లాగి ప్రమాదాలను అరికట్టాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ డి2 ఏఈ రఘు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ, మస్తాన్ పేట ట్రావెల్స్ బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన సిమెంట్ కరెంటు స్తంభాలకు వెంటనే విద్యుత్ తీగలు లాగి ప్రమాదాలను అరికట్టాలని గత రెండు సంవత్సరాల క్రితం మస్తాన్ పేట ట్రావెల్స్ బంగ్లా దగ్గర నుండి పోటర్ లైన్ వెళ్ళు దారిలో రోడ్డు వైడ్నింగ్ సమయంలో విద్యుత్ అధికారులు కరెంట్ పోల్స్ నాటారు ఇంతవరకు విద్యుత్ తీగలు లాగలేదు ఈ విషయంపై అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్న సమస్య పరిష్కారం కాలేదు ఇప్పటికైనా చాలా ప్రమాదకరంగా ఉన్న ఈ విద్యుత్ తీగలను కొత్తగా ఏర్పాటు చేసిన సిమెంట్ కరెంటు స్తంభాలకు వెంటనే విద్యుత్ తీగలు లాగాలని, అలాగే ఐరన్ స్తంభాలను తొలగించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, పట్టణ కమిటీ సభ్యులు షాష, మరియు రఘు, ఆది, సురేంద్ర, రాము, వీరన్న, ఖాదర్, ఓబులేసు, నాగరాజు, శీన, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు,

## నేడు వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలం

**విశాలాంధ్ర-కదిరి:** వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు కదిరి ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద జరిగే వేలం పాటలో పాల్గొన్నదలచిన వారు ఆధార్ కార్డు,పాన్ కార్డు, రూ.5000 టోకెన్ అమౌంట్ చెల్లించి పాల్గొనాలని తెలిపారు. వేలం పాటలో వాహనాలు పొందిన వారు అదనంగా జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారి నూతన వెండి విగ్రహ ప్రతిష్ట

**విశాలాంధ్ర కనేకల్ ..** కనేకల్ గ్రామంలోని ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో మంగళవారం వాసవి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంకాలం వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వ హించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం వారిచే నూతనంగా నిర్మించిన కన్యకా పరమేశ్వరి అమ్మవారి వెండి విగ్రహాన్ని ఊరేగింపుగా శ్రీ చిక్కనేశ్వర దేవాలయం నుండి అమ్మవారి దేవాలయం వరకు భక్తుల కోలాటం భజన కార్యక్రమాల నడుమ తీసుకొచ్చారు. అనంతరం శ్రీ అమ్మవారి వెండి విగ్రహాన్ని శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో చరి ప్రతిష్ట గావించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వారు అందరూ పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**విశాలాంధ్ర, డీహీరేహాల్ :** సిద్దాపురం తాండ గ్రామ శివారులో పేకాటాడుతున్న సిద్దాపురం తండాకు చెందిన ఆరు మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6,350/- నగదు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. సిబ్బంది రంగారెడ్డి, రామాంజనేయులు, మల్లికార్జున పాల్గొన్నారు.

## ఆర్‌డీటీ సేవలను పునరుద్ధరించాలి...

**విశాలాంధ్ర గుత్తి :** పట్టణంలోని ఆర్ఎస్‌లో మంగళవారం జిల్లాలో ఆర్డిటి సేవలు పునః ప్రారంభించాలని భారీ ర్యాలీ నిర్వహించారు. గత ఆరు దశాబ్దాలుగా కరువుకు నిర్ణయమైన అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ పేదరిక నిర్మూలనకు పేదల ఉన్నత విద్యాభివృద్ధికి బడుగు బలహీన వర్గాలకు గృహ నిర్మాణాల కోసం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంలోనూ ఎనలేని సేవలందిస్తున్న ఆర్‌డీటీ సంస్థపై కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు కాకుండా నిరసిస్తూ గుత్తి ఆర్ఎస్ లోని పత్తికొండ రోడ్డు లోపల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుండి రైల్వేస్టేషన్ రోడ్డులో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వందరోజుల మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన పలువురు ఆర్డిటి సంస్థపై నిషేధం ఎత్తివేయాలని ఆర్డిటి సంస్థలు కాపాడుకుందాం అని ఎఫ్‌సి ఆర్ఏ నిధుల విడుదలకు ప్రభుత్వ వెంటేనే చర్యలు చేపట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్తలు కె యం రంగనాయకులు గద్దల మస్తానప్ప సీనియర్ నాయకులు పెద్దల నాగరాజు వైసీపీ నాయకులు జీఎం భాషా, భీమ లింగప్ప మహిళా సంఘం నాయకురాలు గద్దల జయమ్మ గుత్తి ఆర్ఎస్ కు చెందిన మండల నాగరాజు పులి ఈశ్వరయ్య స్టోర్ డీలర్ మస్తాన్ అరుణ్ ఆదినారాయణ ఆర్డిటి సి డి సి మెంబర్లు నరసింహులు ఆర్‌డిటి స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలతో సమావేశం

**విశాలాంధ్ర-యాడికి:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం జిల్లా మలేరియా అధికారి బి ఓబులు ఆదేశాల మేరకు తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు ఆశాడే కార్యక్రమంలో ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో చిగురుపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన పెద్ద పేట గ్రామంలో ఫైలేరియా నైట్ బ్లడ్ కలెక్షన్ ఏఎన్ఎం లకు ఆశా కార్యకర్తలకు తెలియజేశారు. తప్పకుండా గ్రామంలోని ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే తప్పక ప్రకటించాలని తెలిపారు. ప్రతి ఒక్క ఆశా కార్యకర్త దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పక ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జుబేదా సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని కెపిటి వీధిలోగల వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 7వ తేదీ బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘము, వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ కమిటీ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఉదయం 5:30 నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం నుంచి సుప్రభాత సేవ, గణపతి పూజ, నవగ్రహ ఆరాధన ,కలశ స్థాపన పంచామృతాభిషేకం, పాండురంగ స్వామి దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలచే కలశములు ఊరేగింపుగా ఆలయమునకు చేర్చుట, వాసవి మాత ఉత్సావ విగ్రహానికి పాలాభిషేకం, శాశ్వత ఉభయదాతలచే వాసవి మాత హెూమం, భక్తి గీతాలాపన, ఉయ్యాలోత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉయ్యాలో సవం పూజకు శాశ్వత ఉభయ దాతలుగా వాసవి మహిళా మండలి వారు వ్యవహరించడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా వాసవి జయంతి వేడుకలకు పరోక్షంగా ప్రత్యక్షంగా పరోక్షంగా, నగదు, వస్తు రూపేనా ఇచ్చిన వారందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అమ్మవారి రుసుములు బకాయి ఉన్నవారు వెంటనే చెల్లించి రసీదు పొందవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం, వాసవి మహిళా మండలి, వాసవి భజన మండలి, వాసవి నగర సంకీర్తన బృందం తదితర అనుబంధ సంస్థలు పాల్గొన్నారు.

## రోగుల పట్ల ప్రేమ, ఆదరాభిమానాలు కలిగి ఉండాలి ..

**విశాలాంధ్ర-శింగనమల :** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అభయ ఫౌండర్ బాలచంద్ర 5లక్షల రూపాయలతో ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను సమకూర్చారు. మంగళవారం అభయ ఫౌండర్ బాలచంద్ర, డి సి హెచ్ ఎస్, పాల్ రవి కుమార్,ల ఆధ్వర్యంలో మంచినీటి ప్లాంట్‌ను, వీల్ చైర్లు, ఆస్పత్రికి వచ్చిన రోగులకు భోజనాలు చేసేందుకు కుర్చీలు టేబుళ్లను, ప్రారంభించారు, ఈ సందర్భంగా అభయ ఫౌండర్ బాలచంద్ర మాట్లాడుతూ రోగుల పట్ల వైద్యులు ప్రేమానురాగాలు కలిగి ఉండాలని, ప్రేమ ద్వారా అనురాగాలు పెంపొందించుకోవచ్చన్నారు, ఆసుపత్రి సిబ్బంది వస్తువులపై అజమాయిషి కలిగి ఉండాలని, సూచించారు, ప్రభుత్వాలే పని చేస్తాయి అనుకుంటే పొరపాటని మానవత్వం కలిగిన వారు అనేకమంది ఉన్నారని, అలాంటి వారితో సంయమనం పాటించి పనులు చేయించుకోవా లన్నారు, రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతోందని, అలాంటి యువతకు 18 సంవత్సరముల నుండి 35 సంవత్సరముల లోపల ఉన్నవారికి అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, డ్రైవింగ్, హెూమ్ నర్సింగ్, సెల్ రిపేరింగ్, వెల్డింగ్, వైరింగ్, కంప్యూటర్ తదితరాల వాటిలో శిక్షణ కల్పిస్తామని, నిరుద్యోగులు ఎవరైనా ఉంటే అభయ ఫౌండేషన్ వారిని కలవాలన్నారు, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహినాథ్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వైద్య సిబ్బంది, ఈఓఆర్డి వెంకటలక్ష్మి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఆదినారాయణ, సీనియర్ నాయకులు, రాఘవరెడ్డి, మారుతి నాయుడు, దేగల కృష్ణమూర్తి, సి,వెంకటేశు, ఆయకట్టు ప్రెసిడెంట్ జి,సత్యనారాయణ చంద్ర మోహన్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## గుంతకల్ రైల్వే డిఆర్ఎంకు దేశవ్యాప్త సమ్మె నోటీస్..

**విశాలాంధ్ర-గుంతకల్లు:** రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (అనుబంధం) సిఐటియు ఆధ్వర్యంలో రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాకు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడలు తీసుకువచ్చింది వీటిని రద్దు చేయాలని, రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి కాపాడాలని, రైల్వే కార్మికులు రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని అన్నారు. ఈనెల 20 న దేశవ్యాప్త సమ్మె నోటీస్ మరియు డిమాండ్స్ సంబంధించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉల్లిగప్ప, తిమ్మప్ప ,ఎస్ కే యం భాష తదితరులు పాల్గొన్నారు.